భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

ఎంపీ అభ్యర్థి రాగిడికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి

అడుగడుగున బ్రహ్మరథం పట్టిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు

మేడ్చల్ కలెక్టరేట్ : రాంపల్లిలో బీఆర్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

నాచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారికి స్వాగతం పలుకుతున్న మహిళలు

మేడ్చల్ కలెక్టరేట్, మే 10 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధి రాంపల్లిలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పర్యటించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపిస్తే మాజీ సీఎం కేసీఆర్ రాజకీయంగా కీలకంగా వ్యవహరించి, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుతారని తెలిపారు. స్థానికుడైన లక్ష్మారెడ్డిని గెలిపిస్తే మీ కుటుంబ సభ్యుడిగా ఉండి సేవలందిస్తారన్నారు.

బర్రెకు గడ్డి పెట్టి.. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి పలు వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో ఓ చోట పాడి బర్రెలు కన్పించాయి. ఆయన మనసు అటు లాగింది. పాల వ్యాపారం చేసిన పాత రోజులు గుర్తుకు వచ్చాయి. పాడి బర్రెల వద్దకు వెళ్లి, అప్యాయంగా గడ్డి తిన్పించి, ముందుకు సాగారు.

కీసర : మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మాజీ మంత్రివర్యులు, మాజీ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. కీసర మండల పరిధి తిమ్మాయిపల్లిలో శు ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, మండల పార్టీ అధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల మండల ఇన్‌చార్జి సునీత, బీఆర్ఎస్ మండల నాయకులు కందాడి అమరేందర్‌రెడ్డి, గుర్రం శ్రీధర్‌రెడ్డి, తిమ్మాయిపల్లి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

స్థానిక నాయకుడిని ఆశీర్వదించండి

ఉప్పల్ : బీఆర్ఎస్ నాయకులు స్థానిక నాయకుడైన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్‌తో కలిసి పలు కాలనీల్లో పాదయాత్ర చేపట్టారు. బాబానగర్, రాంరెడ్డినగర్, నాచారం ఓల్డ్‌విలేజ్, భవానినగర్, సాయినగర్, రాఘవేంద్రనగర్, ఇందిరానగర్, శాంతి గార్డెన్స్ ప్రాంతాల్లో పాదయాత్ర కొనసాగింది. ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా నిలిచారని, ఎంపీ ఎన్నికల్లోనూ తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్‌గౌడ్, మేకల ముత్యంరెడ్డి, విఠల్‌యాదవ్, కట్ట బుచ్చన్న పాల్గొన్నారు.

చిలుకానగర్ డివిజన్‌లో.. చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ప్రచారానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కాలనీలలో తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నెర్ధం భాస్కర్, పల్లె నర్సింగ్‌రావు, ఎదుల్ల కొండల్‌రెడ్డి, పిట్టల నరేశ్, శేఖర్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లాపూర్ : మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్ డివిజన్లలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జె.ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

ఘట్‌కేసర్ : కొండాపూర్‌లో ప్రచారం చేస్తున్న రైతు సొసైటీ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి

మీర్‌పేట్ డివిజన్ పరిధి రాజీవ్‌నగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించారు. కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ర్యాలీకి స్వాగతం పలుకుతూ ఎలిఫెంట్ చౌరస్తా నుంచి నోమా ఓల్డ్ మల్లాపూర్ భవానీనగర్ కమాన్ మల్లాపూర్ చౌరస్తా మీదుగా వేలాది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య పాల్గొన్నారు.

‘ ఓటు వేసి.. నన్ను గెలుపించండి ’



కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా తనను గెలుపించాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డి ఘట్‌కేసర్ ముస్లిం సోదరులను కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ అధ్యక్షుడు బండారి శ్రీనివాసగౌడ్‌తో కలిసి ఇక్కడి మసీద్‌లలో ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మసీద్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, సోషల్ మీడియా సభ్యుడు ఎండీ సిరాజ్, ముస్లిం నాయకులు, పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- ఘట్‌కేసర్



కీసర : తిమ్మాయిపల్లిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ఉప్పల్ : పండ్ల వ్యాపారికి కరపత్రం అందజేసి, ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బండారి

మల్కాజిగిరి గళం వినిపిస్తాం

మల్కాజిగిరి, మే 10 : పార్లమెంట్‌లో మల్కాజిగిరి గళం వినిపిస్తామని వెంకటాపురం కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. శుక్రవారం ఇందిరానగర్ బస్తీలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ కార్పొరేటర్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూసుకు పోతున్నదని కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్‌లోని కాలనీలో ఇంటింటికి కార్పొరేటర్‌తో పాటు నాయకులు ప్రచారం చేశారు. తెలంగాణ ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతామన్నారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

- మల్కాజిగిరి

గౌతంనగర్‌లో.. బీఆర్ఎస్ ప్రచారం

గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునిత రాముయాదవ్ ఇంటింటికీ ప్రచారం చేశారు. మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మేకల రాముయాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

- నేరేడ్‌మెట్

మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని కార్పొరేటర్ జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని 26వ డివిజన్ కార్పొరేటర్ జిట్టా శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

- జవహర్‌నగర్

కొనసాగిన పాదయాత్ర

కాప్రా డివిజన్‌లోని గాంధీనగర్, సాయిబాబానగర్, వలువర్ నగర్, నేతాజీనగర్, ఎల్లారెడ్డిగూడ, వంపుగూడలోమల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరి నవీన్‌గౌడ్, ఎన్.మహేశ్, కొండల్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, కొప్పులకుమార్, చందు, సుజాత, సరోజ, దేవి ప్రచారంలో పాల్గొన్నారు.

- కాప్రా

బసవేశ్వర జయంతి

మహాత్మా బసవేశ్వర జయంతిని కాప్రా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఇందిరనగర్ చౌరస్తాలోని బసవేశ్వర విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జె. ప్రభుదాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

- మల్లాపూర్

మల్లారెడ్డి వాహనం తనిఖీ

నాగారం నుంచి ఘట్‌కేసర్ వైపు వస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కారును శుక్రవారం పోలీసులు తనిఖీ చేశారు. ఉదయం నుంచి పోచారం సీఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు యంనంపేట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. మధ్యాహ్నం ప్రచారానికి ఘట్‌కేసర్ వైపు వస్తున్న మల్లారెడ్డి కారును ఆపి తనిఖీ చేశారు. పోలీసులకు పూర్తి స్థాయిలో మల్లారెడ్డి సహకరించారు.

- ఘట్‌కేసర్

చిలుకానగర్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. కార్పొరేటర్‌తో ఎమ్మెల్యే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

- ఉప్పల్

రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పిస్తాం

మల్కాజిగిరి చౌరస్తాలో ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి, మే 10 : మల్కాజిగిరి ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పిస్తామని.. నా హామీ అని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సునీతరాము యాదవ్ ఆధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్‌లోని బీహార్ బస్తీ, ఐఎన్ నగర్, గోపాల్‌నగర్, జ్యోతి నగర్, హనుమాన్‌పేట్, మల్లికార్జున్‌నగర్, సాయినగర్, అనుటెక్స్ చౌరస్తా, మల్కాజిగిరి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి మల్కాజిగిరి ప్రజలను ఇచ్చిన ఒక్క హామీని నేరవేర్చక పోవడంతో ప్రతి రోజు రైల్వే గేట్ల వద్ద ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు వస్తున్నాయా.. అని ప్రజలను ప్రశ్నించడంతో లేదు.. లేదు.. అని ప్రజలు నినాదించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతరాము యాదవ్, మురుగేశ్, హుడా మాజీ డైరెక్టర్ వీరేషం యాదవ్, రావుల అంజయ్య, రాము యాదవ్, బద్దం పరుశురాంరెడ్డి, ఖలీల్, విజయకుమారి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే.. కరువొచ్చింది

బోడుప్పల్, మే 10 : కాంగ్రెస్ రాకతోనే కరువు వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం బోడుప్పల్ అంబేద్కర్ చౌరాస్తాలో పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి పాల్గొన్న ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

హామీలను నిలబెట్టుకోవాలి..

అమలుకానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ పాలన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందన్నారు. బోడుప్పల్‌ల్లో ప్రజలకు ఇచ్చిన వక్ఫ్‌బోర్డు సమస్యను పరిష్కరిస్తామని బంగారు మైసమ్మ దగ్గర ఒట్టుదినాలని డిమాండ్ చేశారు. వజ్రేశ్‌యాదవ్, రాపోలు రాములు ప్రజలకు చేసిన ఆరోపణలపై మడ్డిపడ్డారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు రంగబ్రహ్మణ్ణగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, స్థానిక నాయకులు రవిగౌడ్, చక్రపాణిగౌడ్, ఉప్పరివిజయ్, మోతే రాజు, రాసాల మహేశ్‌యాదవ్, పాండురంగ, శత్రజ్ఞ పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

నేరేడ్‌మెట్, మే 10 : విద్యార్థిని అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం... ఆర్కేపురం ఆఫీసర్స్‌కాలనీలో నివాసం ఉంటున్న ఓ కుటుంబానికి చెందిన పి.లిడియా వెంకటాపురంలోని వందన కాలేజీలో ఇంటర్ పూర్తి చేసింది. ఈ నెల పరీక్షల ఫలితాలు రాగా.. పాస్ అయ్యానని కుటుంబ సభ్యులకు తెలిపింది. 9న లెటర్ రాసి ఇంట్లోపెట్టి పాస్ అవ్వలేదు అని చెప్పి వెళ్లిపోయింది. దాంతో కుటుంబ సభ్యులు అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం కుటుంబ సభ్యులు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

యాప్రాల్‌లో వృద్ధురాలు..

జవహర్‌నగర్, మే 10: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వృద్ధురాలు అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. జేజే నగర్, అనితా ఎన్‌క్లేవ్‌లో రాహుల్ కుమార్, తల్లి శాంతిదేవి కుటుంబసభ్యులతో నివాసం ఉంటున్నారు ఈ నెల 9న ఇంటి నుంచి బయటకు వెళ్లిన శాంతిదేవి తిరిగి రాలేదు. దీంతో శాంతిదేవి ఆచూకీ కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. దాంతో కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.